ప్రజాశక్తి
బుధవారం 27 డిసెంబర్ 2023
5
అల్లూరి సీతారామరాజు

అల్లూరి జాయింట్ కలెక్టర్‌గా కార్తీక్

ప్రజాశక్తి -పాడేరు: అల్లూరి జిల్లా నూతన సంయుక్త కలెక్టర్‌గా కొల్లబత్తుల కార్తీక్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. జేసీగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం కలెక్టర్ చాంబర్‌లో జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్‌ను మర్యాద పూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా కలెక్టర్ వారికి చేపట్టాల్సిన విధులు, జిల్లా పరిస్థితుల గురించి తెలియజేసారు. 2020 ఐఎఎస్ బ్యాచ్‌కు చెందిన కార్తీక్, శిక్షణ అనంతరం కడప లో సహాయ కలెక్టర్‌గా పని చేసారు. అనంతరం శ్రీ సత్యసాయి జిల్లా పెనుగొండ సబ్ కలెక్టర్‌గా పని చేసి అల్లూరి జిల్లాకు జేసీగా బదిలీ పై వచ్చారు. కొత్తగా వచ్చిన జేసీకి వారి కార్యాలయపు అధికారులు, సిబ్బంది పుష్ప గుచ్చాలు అందజేసి స్వాగతం పలికారు.

కలెక్టర్‌ను కలిసిన జెసి కార్తీక్

హోరెత్తిన ఖాళీ కంచాల మోత

అంగన్వాడీల నిరవధిక సమ్మెలో 15వ రోజున వినూత్న నిరసన

అరకులో ఖాళీ కంచాలను గరిటెలతో మోగిస్తూ నిరసన తెలుపుతున్న అంగన్వాడీలు

ప్రజాశక్తి- పాడేరు: కనీస వేతనం చెల్లింపు, ఇతర సమస్యలను పరిష్కరించాలని అంగన్వాడీ వర్కర్లు హెల్పర్లు చేపట్టిన సమ్మె మంగళవారం15వ రోజుకు చేరుకుంది . స్థానిక ఐసిడిఎస్ కార్యాలయం ఎదుట అంగన్వాడీలు ఖాళీ కంచాలను గరిటెలతో మోగిస్తూ వినూత్న నిరసన చేపట్టారు. నిత్యావసర సరుకుల ధరలు రెట్టింపు అయ్యాయని ఏం కొనేటట్లు? లేదని, ఏం తినేటట్లు? లేదని, రాగాలు తీస్తూ తమ జీతాలు పెంచాలని ప్రభుత్వానికి మొరపెట్టుకుంటూ నినాదాలు చేశారు. సమ్మెలో భాగంగా అంగన్వాడీ వర్కర్లు రోజుకో విధంగా ప్రభుత్వ తీరుపై నిరసన వ్యక్తం చేస్తూ నిర్వహిస్తున్న వినూత్న నిరసనలు చేపడుతుండగా, ప్రజలు, ప్రజాసంఘాల నుంచి మద్దతు వస్తోంది.అంగన్వాడీల నిరసన దీక్షలకు సమ్మెకు సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం నాయకులు మద్దతు తెలిపారు.కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొట్టగుల్లి భాగ్యలక్ష్మి దిన్నా ఇంద్ర విజయ అంబికా జయ కాంతమ్మ ఛాయాదేవి పాల్గొన్నారు.

అరకు/అరకులోయ రూరల్: అంగన్వాడీ సమ్మె 15వ రోజున ఎపి అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) రాష్ట్రకమిటీ పిలుపుమేరకు ఖాళీ కంచాలతో గరిటెలతో మోగిస్తూ నిరసన చేపట్టారు ఆదివాసీగిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పి బాలదేవ్ అంగన్వాడీల సమ్మెకు మద్దతు ప్రకటించారు. యూనియన్ ప్రాజెక్ట్ అధ్యక్ష కార్యదర్శులు లక్ష్మి, వెంకటలక్ష్మి, జిల్లా అధ్యక్షులు డి నాగమ్మ తదితరులు మాట్లాడుతూ, అంగన్వాడీల సమ్మెకు . ప్రజలు, వివిధ సంఘాల నుండి పెద్ద ఎత్తున మద్దతు వస్తున్నా ప్రభుత్వం స్పందించకపోవడం దుర్మార్గమన్నారు.కార్యక్రమంలో ప్రాజెక్ట్ నాయకులు నిర్మల భారతి, భవాని, సీత పాల్గొన్నారు.

విఆర్.పురం సమ్మెశిబిరం వద్ద నిరసనగా అంగన్వాడీల కోలాటం

డుంబ్రిగుడ: అంగన్వాడీల సమ్మెలో భాగంగా మంగళవారం మండల కేంద్రంలోని యూనియన్ బ్యాంక్ జంక్షన్ హైవే రోడ్డు వద్ద కూర్చుని ఖాళీ కంచాలను గరిటీలతో కొడుతూ వినూత్న రీతిలో ఆందోళన చేపట్టారు. సంఘం మండల అధ్యక్షురాలు కే కొండమ్మ, మీనా, అంగన్వాడి కార్మికులుపాల్గొన్నారు.

చింతపల్లి : 15వ రోజున సమ్మెలో భాగంగా అంగన్వాడీలు ఖాళీ కంచాలు మోగించి నిరసనను వ్యక్తం చేశారు. ప్రభుత్వం స్పందించి సమస్యలు పరిష్కరించాలని వారు నినదించారు. ప్రాజెక్టు అధ్యక్ష కార్యదర్శులు రాములమ్మ పెంటమ్మ,పదకొండు సెక్టార్ల అంగన్వాడీలు పాల్గొన్నారు

ముంచింగిపుట్టు: : అంగన్వాడీలు నిరవధిక సమ్మెలో భాగంగా 15వ రోజున రాష్ట్ర ప్రభుత్వానికి తమ గోడు వినిపించేలా ా ఖాళీ కంచాలకు గరిటెలతో మోగిస్తూ నిరసన చేపట్టారు. సిఐటియు మండల కార్యదర్శి కే శంకరరావు, ఉపాధ్యక్షులు పి భీమరాజు, ఏఐటీయూసీ హమాలీల మండల అధ్యక్షుడు బలరాం, సెక్రటరీ సుబ్బారావు తదితరులు పాల్గొని సంపూర్ణ మద్దతు తెలిపారు. కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు ఎం ఎం శ్రీను, కే నర్సయ్య, పి సత్యనారాయణ, వైస్ ఎంపిపి, అంగన్వాడి సంఘ నాయకులు సత్యవతి మావుళ్ళమ్మ, ఈశ్వరమ్మ, సుజాత, కాంతమ్మ, భవాని పాల్గొన్నారు.

పెదబయలు : సమ్మె చేస్తున్న అంగన్వాడీలు తమ ఆందోళనను ఉధృతం చేసే క్రమంలో మంగళవారం ఖాళీ కంచాలను గరిటెలతో మోగించి నిరసన చేపట్టారు. పెదబయలులో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బొండా సన్నిబాబు, అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నేత రాజమ్మ మాట్లాడుతూ ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరిచి, తమసమస్యలను పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు సాగిన ధర్మానపడాల్, అంగన్వాడీ అ యూనియన్ జిల్లా నాయకులు టి రాజమ్మ, శాంతి, కొండమ్మ, వరహాలమ్మ, భవాని, సరస్వతి, పద్మ, కొండమ్మ, సుశీల గంగమ్మ పాల్గొన్నారు.

అనంతగిరి : అంగన్వాడీల సమ్మెలో భాగంగా ఖాళీకంచాలను గరిటెలతో మోగిస్తూ వినూత్న రీతిలో నిరసన ు చేపట్టారు. మంగళవారం స్థానిక సర్పంచ్ సోమ్మెల రూతు. సిపిఎం మండల కార్యదర్శి ఎస్ .నాగులు సంఘీభావాన్ని తెలిపారు యూనియన్ నేతలు సిహెచ్, కళావతి పి, మంజుల పాల్గొన్నారు

రంపచోడవరం : స్థానిక తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో సిఐటియు ఆధ్వర్యంలో అంగన్వాడీ వర్కర్స్, హెల్పర్స్, మినీ అంగన్వాడీలు చేపట్టిన సమ్మెలో భాగంగా 15వ రోజు కంచాలు, గరిటెలు మోగిస్తూ నిరసన తెలిపారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు కె.రామలక్ష్మి, సింగర్ అమ్మ, మంగయమ్మ, రంపచోడవరం, దేవీపట్నం మండలాల అంగన్వాడీలు పాల్గొన్నారు. అంగన్వాడీల ఆందోళనకు ఆశా వర్కర్లు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షురాలు మట్ల వాణిశ్రీ మాట్లాడుతూ 15 రోజులుగా రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున అంగన్వాడీలు ఆందోళన చేస్తుంటే ప్రభుత్వానికి చీమకుట్టినట్టు కూడా లేకపోవడం దారుణమన్నారు.

ఎటపాక : 15 రోజుల నుండి ఆందోళన చేస్తున్న అంగన్వాడీలు మంగళవారం దీక్షా శిబిరంలో కంచాలు మోగించి నిరసన తెలియజేశారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు సూర్య కుమారి, సిఐటియు నాయకులు ఆటిశెట్టి రాము అంగన్వాడీలు ఆయాలు పాల్గొన్నారు.

కొయ్యూరు : 15వ రోజు సమ్మెలో భాగంగా ఎంపీడీవో కార్యాలయం వద్ద అంగన్వాడీలు ఆట ఆడుతూ స్టీల్ కంచాలను మోగిస్తూ వినూత్నంగా డబ్బులు కొడుతూ నిరసన తెలిపారు. కార్యక్రమంలో గిరిజన సంఘం జిల్లా నాయకులు ఎస్ సూరిబాబు అధిక సంఖ్యలో అంగన్వాడీలు పాల్గొన్నారు.

అడ్డతీగల : స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో 15 రోజులుగా సమ్మె చేస్తున్న అంగన్వాడీలకు మద్దతుగా అంగన్వాడీ సెంటర్లకు చెందిన పిల్లల తల్లులు ఖాళీ కంచాలను గరిటలతో కొడుతూ నిరసన వ్యక్తం చేశారు. అంగన్వాడీల ఆందోళనకు రంపచోడవరం మాజీ ఎమ్మెల్యే వంతల రాజేశ్వరి సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో గంగవరం మాజీ ఎంపీపీ తీగల ప్రభ, టిడిపి నాయకులు జర్త రమణ, బఠాణి వరలక్ష్మి పాల్గొన్నారు.

విఆర్.పురం : స్థానిక రేకపల్లి జంక్షన్ వద్ద ఏర్పాటు చేసిన సమ్మె దీక్ష శిబిరం 15వ రోజుకు చేరింది. దీక్ష శిబిరం వద్ద మంగళవారం అంగన్వాడీలు కోలాటం ఆడుతూ నిరసన తెలియజేశారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు పూణెం సత్యనారాయణ, యూనియన్ మండల కార్యదర్శి రాజేశ్వరి, నాయకులు కనక మహాలక్ష్మి, వర్కర్స్ ఆయాలు పాల్గొన్నారు.

రాజవొమ్మంగి : స్థానిక ఆర్ అండ్ బి అతిథి గృహం ఎదురుగా అంగన్వాడీలు చేస్తున్న దీక్ష శిబిరానికి స్థానిక శ్రీవిఘ్నేశ్వర తాపీ పని వారుల సంఘం నాయకులు, టైలర్లు సంఘం నాయకులు, డివైఎఫ్ఐ, గిరిజన సంఘం, సిఐటియు, ఆశా వర్కర్ల యూనియన్ నాయకులు దీక్షా శిబిరంలో కూర్చొని మద్దతు తెలిపారు. ఖాళీ కంచాలు మోగించి నిరసన తెలియజేశారు. కార్యక్రమంలో ఆయా సంఘాల నాయకులు ఎస్.వీరబాబు, ఎన్.రామకృష్ణ, పి ఈశ్వరరావు, కొండ్ల సూరిబాబు, కుంజం జగన్నాధం, పి రామరాజు, టి.శ్రీను, సూర్యకుమారి, లక్ష్మీశ్రీ తదితరులు పాల్గొన్నారు.

సీలేరు : అంగన్వాడి న్యాయపరమైన డిమాండ్లు రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి సత్యనారాయణ డిమాండ్ చేశారు. జీకే వీధి మండలంలో అంగన్వాడీ వర్కర్లు తలపెట్టిన సమ్మె 15వ రోజూ కొనసాగింది. ఎల్ సత్యవతి, అప్పలనరస, వెంకటి, ఎస్.భవాని పాల్గొన్నారు.

కూనవరం : తమ సమస్యలు పరిష్కరించాలని అంగన్వాడీల చేస్తున్న సమ్మె 15వ రోజుకి చేరింది. అంగన్వాడీలకు టీడీపీ నాయకులు మద్దతు తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు యడవల్లి భాస్కర్‌రావు, పొడియం అప్పారావు, సీపీఎం నాయకులు తాలూరి శ్రీనివాసరావు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు మేకల నాగేశ్వరరావు, రైతు సంఘం నాయకులు గడ్డిపాటి షణ్ముఖరావు పాల్గొన్నారు.

శబరి నదిలో దిగి నిరసన

శబరి నది నీటిలో నిరసన వ్యక్తం చేస్తున్న అంగన్వాడీలు

చింతూరు : రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న ఆందోళనలో భాగంగా అంగన్వాడి కార్యకర్తలు మంగళవారం మండల కేంద్రంలోని శబరి నదిలో దిగి వినూత్నంగా నిరసన చేపట్టారు. ఉద్యోగ భద్రత కల్పించాలని. నెలకు 26 వేల రూపాయలు వేతనం ఇవ్వాలని, నినాదాలు చేశారు. అనంతరం శబరి నదిలో వినతిపత్రాన్ని జారవిడుస్తూ శబరితల్లి జగన్ మనసును మార్చి మా కోరికలు తీర్చాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు పోడియం లక్ష్మణ్, ఎర్రం శెట్టి శ్రీనివాసరావు, పల్లపు వెంకట్, అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

అంగన్వాడీలకు మద్దతుగా తహశీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న ఆశాలు

అంగన్వాడీలకు ఆశాల మద్దతు

కూనవరం: అంగన్వాడీల సమస్యలను పరిష్కరించాలని ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యాన కూనవరం తాసిల్దార్ అనసూయకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి కొమరం పెంటయ్య, ఆశా వర్కర్స్ విజయ, మంగమ్మ, వెంకటరమణ, సుగుణ, అల్లం ఇంద్ర, తదితరులు పాల్గొన్నారు

ఎమ్మెల్యే వాహనం ముందు బైఠాయింపు

ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి వాహనాన్ని అడ్డగించి నిరసన తెలియజేస్తున్న అంగన్వాడీలు

జిమాడుగుల : మండల కేంద్రంలో అంగన్వాడీల సమ్మె 15వ రోజుకు చేరిన సందర్భంగా ఖాళీకంచాలతో నిరసన తెలిపారు. అటుగా వచ్చిన పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లిభాగ్యలక్ష్మి వాహనాన్ని రోడ్డుపై అడ్డగించి, వాహనం ముందు బైఠాయించి నిరసన చేపట్టారు. అంగన్వాడీల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇవ్వడంతో అడ్డుతొలిగారు.

ఎఎస్‌పి జగదీష్‌కు వినతిపత్రం ఇస్తున్న అంగన్వాడీ కార్యకర్తలు

తాళాలు బద్దలుగొట్టిన వారిపై చర్యలు తీసుకోండి

ప్రజాశక్తి-రాజవొమ్మంగి

తమకు ఎటువంటి సమాచారం ఇవ్వకుండా అంగన్వాడీ కేంద్రాల తాళాలు బద్దలుగొట్టిన అధికారులు, సచివాలయ సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని రంపచోడవరం ఏఎస్పీ జగదీష్ హడహళ్లికి మంగళవారం స్థానిక అంగన్వాడీ వర్కర్లు వినతిపత్రం అందజేశారు. తమ సమస్యలను పరిష్కరించాలని 15 రోజులుగా సమ్మె చేస్తుండగా, ఐసిడిఎస్, సచివాలయ సిబ్బంది, మహిళా పోలీసులు అంగన్వాడీలకు ఎటువంటి సమాచారం ఇవ్వకుండా అంగన్వాడీ కేంద్రాల తాళాలు పగలగొట్టారని పేర్కొన్నారు. కేంద్రాల్లో ఉన్న విలువైన రికార్డులు, పౌష్టికాహార సరుకులు పోతే ఎవరు సమాధానం చెబుతారని, ఆ నెపం తమ మీద నెట్టేసే పరిస్థితి ఉన్న నేపథ్యంలో తగు చర్యలు తీసుకోవాలని కోరారు. తమ సమస్యలను ప్రభుత్వం, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారాన్ని కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ నాయకులు కె వెంకటలక్ష్మి, సిహెచ్ కుమారి, ఎల్ సత్యవతి, రాజేశ్వరి, రమణి, నూకరత్నం తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి -విఆర్.పురం

మండల కేంద్రం రేకపల్లి వెలుగు ఆవరణలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రేకపల్లి సర్పంచ్ పూనేం సరోజిని ఎంపీటీసీ మంగళవారం లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అధికారులు రైతుల వద్ద నుండి కొనుగోలు చేస్తున్న ధాన్యం విషయంలో షరతులు లేకుండా తడిచిన ధాన్యాన్ని కూడా కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. కొన్న ధాన్యానికి బిల్లులు సకాలంలో రైతులకు చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు పూనం సత్యనారాయణ, ఎంపీటీసీ విజయలక్ష్మి, వైసిపి నాయకులు, వ్యవసాయ శాఖ అధికారులు, వెలుగు సిబ్బంది పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న రేఖపల్లి సర్పంచ్ పూనెం సరోజిని

యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

ఎఎస్‌పి జగదీష్

ప్రజాశక్తి-రాజవొమ్మంగి

చదువుకునే యువత జూదం, మద్యం, కోడిపందాలు వంటి వ్యసనాలకు బానిస కాకుండా చదువుపై క్రీడలపై దృష్టి సారించాలని రంపచోడవరం ఏఎస్పి జగదీష్ ఆడహళ్లి అన్నారు. మంగళవారం ఏఎస్పీ లోతట్టు గ్రామాల్లో నివసిస్తున్న కోందు జాతి గిరిజనులకు రగ్గులు, గిరిజన యువతకు వాలీబాల్ కిట్లు పంపిణీ చేశారు. వారి గ్రామాల్లో నెలకొన్న సమస్యలు అడిగి తెలుసుకుని వాటి పరిష్కారాన్ని కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం పదవ తరగతిలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థిని, విద్యార్థులకు స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్ఎస్సి డిజి శిక్షణకు స్క్రీనింగ్ టెస్ట్ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పలు సూచనలు చేశారు. ఇందులో అత్యధిక మార్కులు సాధించిన గిరిజనులకు మారేడుమిల్లి వైటీసీలో 40 రోజులపాటు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. అనంతరం జడ్డంగి గ్రామంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన చెక్పోస్ట్‌ను ఏఎస్పీ అడహళి ప్రారంభించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమం స్థానిక సీఐ ఎ.స్వామినాయుడు, రాజవొమ్మంగి, జడ్డంగి ఎస్ఐలు ఎస్ వెంకయ్య, రఘునాథరావు, ఎస్బి హెడ్ కానిస్టేబుల్ నాగ దుర్గారావు, రాజవొమ్మంగి, జడ్డంగి పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

గిరిజనులకు రగ్గులు పంపిణీ చేస్తున్న ఎఎస్‌పి జగదీష్

సారా, గంజాయి రవాణాకు అడ్డుకట్ట

మన్యంలో గంజాయి, నాటుసారా అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయడం జరుగుతుందని రంపచోడవరం ఏఎస్పీ జగదీష్ ఆడహళ్లి అన్నారు. వార్షిక తనిఖీల్లో భాగంగా రాజబొమ్మంగి, జడ్డంగి పోలీస్ స్టేషన్లను మంగళవారం ఆయన తనిఖీ చేశారు. రికార్డులు పరిశీలించి సిబ్బంది పనితీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ, పోలీస్ స్టేషన్లో క్రైమ్ రేటు తగ్గిందని, రోడ్డు ప్రమాదాల జరక్కుండా ప్రత్యేక డ్రైవ్ ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పారు. మారుమూల గ్రామాలకు పోలీసులు వెళ్లి వారి సమస్యలు అడిగి తెలుసుకోవాలని, వారితో మమేకం అవ్వాలని సిబ్బందిని సూచించారు. ఎస్ఎస్‌సి జిడి కానిస్టేబుల్ పోస్టులకు ప్రిపేర్ అవుతున్న గిరిజన యువతకు ఉచిత శిక్షణ కోసం ఏడు మండలాలకు సంబంధించి సుమారు 75 మందికి ఎంపిక చేసి మారేడిమిల్లి వైటీసీలో శ్యామ్ ఇన్స్టిట్యూట్ వారిచే 40 రోజులు బాటు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. అనంతరం సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఏఎస్పీ వెంట స్థానిక సీఐ అల్లు స్వామి నాయుడు, ఎస్ఐ ఎస్ వెంకయ్య, ఎస్బి హెడ్ కానిస్టేబుల్ నాగ దుర్గారావు, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

చింతూరు ప్రధాన రహదారి వద్ద దట్టంగా కురుస్తున్న మంచు

దట్టంగా పొగ మంచు

ప్రజాశక్తి-చింతూరు : చింతూరు మన్యంలో పొగ మంచు దట్టంగా కురుస్తోంది. మంచు ముసుగులో మన్య సీమ అందాలు ఆకట్టుకుంటున్నాయి. పల్లెల్లో పగలే వెన్నెలలా వాతావరణం నెలకొంది. 10 గంటలైనా భానుడు కనిపించడం లేదు. మంచు కురుస్తూ.. నేలతడుస్తూ చలి గిలిగింతుల పెడుతున్నా బతుకు బాటలో ప్రజలు పయనం సాగిస్తూనే ఉన్నారు. దట్టమైన పొగ మంచు రహదారులను కమ్మేస్తూ రవాణాకు విఘాతం కలుగుతున్నా వాహనదారుల ప్రయాణాలు ఆగడం లేదు. మంచు పల్లకిలో ఉన్న ప్రకృతి అందాలను ఆస్వాదిస్తూ విహారయాత్రికులు మన్యంలో పర్యటిస్తున్నారు.

నేడు పోలీస్ స్టేషన్‌లో స్క్రీనింగ్ టెస్ట్

ప్రజాశక్తి-రాజవొమ్మంగి: మండలంలో ఎస్ఎస్‌సి (జిడి) పరీక్షలకు ప్రిపేర్ అవుతున్న వారికి బుధవారం ఉదయం 9 గంటలకు రాజావొమ్మంగి, జడ్డంగి పోలీస్ స్టేషన్లో స్క్రీనింగ్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందని, ఇందులో పాస్ అయిన విద్యార్థులకు 40 రోజులు పాటు శ్యామ్ కోచింగ్ సెంటర్ ఆధ్వర్యాన ఉచిత శిక్షణ, వసతి సౌకర్యం కల్పిస్తున్నటు స్థానిక సీఐ స్వామినాయుడు సోమవారం విలేకరులకు తెలిపారు. ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

స్కూల్‌గేమ్స్ అండర్-4 బాలుర వాలీబాల్ పోటీల్లో

ఆంధ్రా జట్టుకు తృతీయ స్థానం

ప్రజాశక్తి -పాడేరు

ఒడిశా రాజధాని భువనేశ్వర్‌లో ఈ నెల 22 నుంచి 26 వరకు నిర్వహించిన 67వ జాతీయ స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా అండర్ 14 బాలుర వాలీబాల్ పోటీల్లో, ఆంధ్రప్రదేశ్ జట్టు తృతీయస్థానంలో నిలిచింది. ఉత్తరాఖండ్‌పై, 25-19, 19-25,25-18 స్కోర్‌తో విజయం సాధించి మూడోస్థానంలో నిలిచింది. తతీయ స్థానం కైవసం చేసుకుంది.

అల్లూరి జిల్లా పాడేరు తలారిసింగి సిఎహెచ్ స్కూల్ గ్రౌండ్స్ ప్రత్యేక శిక్షణ పొందిన తర్వాత అరకులోయ మండలం కంటబంసుగుడ సిఎహెచ్ స్కూల్ మైదానంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి క్రీడా పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన జాతీయజట్టుకు ఎంపికైన క్రీడాకారులంతా పాడేరులో ప్రత్యేక తర్ఫీదు పొందారు. అనంతరం భువనేశ్వర్‌లో జరిగిన జాతీయస్థాయిపోటీల్లో ఆంధ్రప్రదేశ్ జట్టుబాలుర విభాగంలో మూడోస్థానంలో నిలిచిందని స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కార్యదర్శి పాంగి.సూరిబాబు, భువనేశ్వర్ నుంచి ఫోన్ ద్వారా సమాచారం అందించారు. అల్లూరి జిల్లాగా ఆవిర్భవించిన తర్వాత తొలిసారిగా ఇక్కడతర్ఫీదుపొందిన వాలీబాల్ క్రీడాకారుల జట్టు జాతీయస్థాయిలో రాణించడంపై సూరిబాబు హర్షం వ్యక్తం చేశారు. పూర్తిసహకారం అందించిన స్కూల్ గేమ్స్ రాష్ట్ర కార్యదర్శి భానుమూర్తిరాజు , పరోక్షంగా సహకరించినఆర్ఐపిఇ డాక్టర్ మనోహర్, షేక్ మహబూబ్ భాషాలకు ధన్యవాదాలు తెలిపారు. పాడేరులోశిక్షణకు సహకరించిన కలెక్టర్ సుమిత్‌కుమార్, పిఒ అభిషేక్, డిఇఒ గౌరీశంకర్,గిరిజన సంక్షేమ డీడీ కొండలరావు, అరకు, పాడేరు ఎంఇఒలకు, హెచ్ఎంలు, వార్డెన్లకు కృతజ్ఞతలు సూరిబాబు తెలిపారు. జాతీయ స్థాయి పోటీలలో రాణించిన క్రీడాకారులకు కోచ్ కమ్ టీమ్ మేనేజర్లుగామధు,, లైకొన్, తాంగుల. సద్దు, దమయంతి, అప్పలరాజు వ్యవహరించారు.

తృతీయ స్థానంలో నిలిచిన ఆంధ్రా వాలీబాల్ క్రీడాకారులు

గురుకులాల ఆటల పోటీల్లో ప్రతిభ

ప్రజాశక్తి- పెదబయలు : గురుకులాల జోన్-1 ఆటల పోటీల్లో స్థానిక గిరిజన గురుకుల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. ఈనెల స్థానిక గిరిజన గురుకుల బాలుర పాఠశాల్లో అండర్ 17 విభాగంలో ఈనెల 21, 22, 23 తేదీల్లో శ్రీకాకుళం జిల్లా పెద్దమడి గురుకుల పాఠశాలలో నిర్వహించిన అండర్ 17 బాలుర విభాగం క్రీడాపోటీల్లో ల్లో పెదబయలు గురుకులం విద్యార్థులు పాతుని చంటిబాబు 800 మీటర్లు పరుగు పందెంలో ద్వితీయ స్థానం, 400 మీటర్లు పరుగులో ద్వితీయస్థానం, డిస్కస్ త్రోలో ద్వితీయ స్థానం నిలవగా, 4+400 మీటర్ల రిలే పరుగుపందెంలో చంటిబాబుతోపాటు వి పరశురామ్, ఎస్ స్వరాజ్ ఎ దేవిశ్రీ ప్రసాద్ ప్రథమస్థానంలో నిలిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపల్ డిఎస్ శంకరరావు తెలిపారు. విజేతలతోపాటు పిఇటిలు రాంబాబు, పీడీ సాగిన గిరిప్రసాద్ పడాల్‌ను అభినందించారు.కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది విద్యార్థులకు అభినందించారు

పతకాలు చూపుతున్న విద్యార్థులు

అట్టహాసంగా 'ఆడుదాం ఆంధ్ర' క్రీడాపోటీలు

పాడేరులో క్రీడా కిట్లు పంపిణీ చేస్తున్న కలెక్టర్, ఎమ్మెల్యే

ప్రజాశక్తి -పాడేరు: గ్రామీణ ప్రాంతాలలోని క్రీడా ఆణిముత్యాలను వెలికి తీయడమే ప్రభుత్వ లక్ష్యమని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ స్పష్టం చేసారు. మంగళవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఆడుదాం ఆంధ్రా పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ యువత క్రీడలలో పాల్గొని జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని సూచించారు. క్రీడాకారులకు క్రీడా యూనిఫారం, కిట్లు పంపిణీ సామగ్రి పంపిణీ చేసామన్నారు. జెడ్పి చైర్‌పర్సన్ జె. సుభద్ర మాట్లాడుతూ ఆడుదాం ఆంధ్రా క్రడీలు యువతకు మంచి అవకాశమని అన్నారు.. గిరిజన ప్రాంతంలో ఆణిముత్యాలు లాంటి క్రీడాకారులున్నారని వారిని ప్రోత్సహిస్తామన్నారు.పాడేరు ఎమ్మెల్యేకొట్టగుల్లి భాగ్యలక్ష్మి మాట్లాడుతూ గ్రామీణ క్రీడాకారుల ప్రతిభను వెలికి తీయడానికి ప్రభుత్వం ఆడుదాం ఆంధ్రా క్రీడలను నిర్వహిస్తోందన్నారు 45 రోజులపాటు నిర్వహించే క్రీడల్లో విజేతలకు నగదు పురస్కారాలుంటాయన్నారు. ట్రైకార్ చైర్మన్ శతక బుల్లిబాబు మాట్లాడుతూ ఆరోగ్యవంతమైన ఆంధ్రా స్థాపనకు ఆడుదాం ఆంధ్రా క్రీడలు దోహద పడతాయన్నారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కె. కార్తీక్, బదిలీపై వెళుతున్న జాయింట్ కలెక్టర్ జె.శివ శ్రీనివాసు, డిఎస్‌డిఒ జగన్మోహనరావు, ఎంపిడిఒ నవీన్, తాహశీల్దార్ వి.త్రినాధరావు నాయుడు, డి ఆర్ డి ఏ పిడి వి. మురళి, ఎంపిపి ఎస్ .రత్నకుమారి, ఎల్ డి ఎం రవితేజ,పాల్గొన్నారు.

అనంతగిరి: కొత్తవలస బాలుర పాఠశాల నిర్వహించిన ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలను స్థానిక జెడ్పిటిసి దీసరి. గంగరాజు, ఎంపిపి శెట్టి నీలవేణి ప్రారంభించారు. ఈ సందర్భంగా జెడ్‌పిటిసి గంగరాజు మాట్లాడుతూ, గిరిజన యువతలో క్రీడానైపుణ్యానికి కొదవ లేదని, ఇటువంటి పోటీల్లో పాల్గొనడం, క్రీడల్లో రాణించడం ద్వారా మంచిపేరు తెచ్చుకోవాలన్నారు. కార్యక్రమంలో అనంతగిరి సర్పంచ్ సోమ్మెల. రూతు ఎగువశోభ సర్పంచ్ కె.సింహద్రి కో ఆప్షన్ సభ్యులు షేక్ మదీనా ఎంపీడీవో హర్షిత్ రాజా. ఎటిడబ్ల్యూఒ వెంకటరమణ. ఎంఇఒ బాలాజీ సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఎస్, నాగులు పంచాయతీ సెక్రటరీలు శ్రీనివాస్ రెడ్డి బాలకష్ణ, రమేష్, హెచ్ఎం అప్పలస్వామి పాల్గొన్నారు

పెదబయలు : సీకరి గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల ప్రాంగణంలో ఆడదాం ఆంధ్ర ఆటల పోటీలను అరకు ఎమ్మెల్యే శెట్టి పాల్గుణ ప్రారంభించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కూడా రాజబాబు, స్థానిక సర్పంచ్ గుల్లల కష్ణారావు, ఎంపీటీసీ వంతల ఆనందరావు వైసిపి నేతలు గంపరై సూరయ్య, పిఎసిఎస్ చైర్మన్ గంపరాయి వెంకయ్య, కొర్ర కనకరాజుపాల్గొన్నారు

హుకుంపేటలో పోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ఫాల్గుణ

హుకుంపేట : స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆడుదాం ఆంధ్ర క్రీడాపోటీలను ఐటిడిఎ పిఒ అభిషేక్‌తో కలిసి స్థానిక ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణ ప్రారంభించారు. ప్రభుత్వ అధికారులు క్రిడోపాధ్యాయులు వైసిపి నాయకులు ప్రజాప్రతినిధులతో జాతీయ గీతం ఆలపించారు.కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటరావు, తహసిల్దార్ రాజ్యలక్ష్మి, ఎంపీపీ కూడా రాజుబాబు,జెడ్పిటిసి రేగం మత్స్య లింగం. సర్పంచ్ ఎంపీటీసీలు పాల్గొన్నారు

దుంబ్రిగుడ: : అడుగుదాం ఆంధ్ర ఆటల పోటీలను స్థానిక ఎంపీపీ బి ఈశ్వరి ,జడ్పిటిసి సిహెచ్ జానకమ్మ ప్రారంభించారు. పోతంగి పంచాయితీ కోసంగిలో క్రికెట్ మ్యాచ్‌ను నిర్వహించారు.కార్యక్రమంలో సర్పంచ్ వెంకట్రావు, ఎంపిటిసి ఎం గీత,ఎంపీడీవో బి ఉషారాణి, సచివాలయ ఉద్యోగులు, గ్రామ వాలంటీర్లు, క్రీడాకారులు పాల్గొన్నారు.

విఆర్.పురం : మండలంలోని రామవరం గ్రామ సచివాలయం ఆవరణలో ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలను ఎంపీపీ కారం లక్ష్మి, జెడ్పిటిసి వాళ్ళ రంగారెడ్డి, స్థానిక సర్పంచ్ కారం బుచ్చమ్మ మంగళవారం లాంఛనంగా ప్రారంభించారు. రేఖపల్లి ఆంధ్ర సెటిల్ గ్రౌండ్ వద్ద స్థానిక సర్పంచ్ సరోజిని, ఎంపీటీసీ బంధం విజయలక్ష్మి, సిపిఎం జిల్లా నాయకులు పూనెం సత్యనారాయణ, ఏఎస్‌డిఎస్ వి.గాంధీ బాబు, ఎంపీడీవో ఫణీంద్ర రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు పంకు సత్తిబాబు, తాతబాబు, ప్రకాష్, సచివాలయ అధికారులు పాల్గొన్నారు.

విఆర్.పురంలో పోటీలను ప్రారంభిస్తున్న ఎంపిపి లక్ష్మి తదితరులు

సీలేరు : జీకే వీధి మండలం సీలేరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గ్రౌండ్లో సిఆర్పిఎఫ్ డిఎస్పి సురేష్, స్థానిక ఎస్ఐ రామకృష్ణ ఆడుదాం ఆంధ్రా పోటీలను ప్రారంభించారు. వాలీబాల్ పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపిటిసి పిల్లా సాంబమూర్తి, సర్పంచ్ దుర్గో, గుమస్తా ప్రకాష్, ఉప సర్పంచ్ కే. వల్లి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

కొయ్యూరు : మండలంలోని కొండగోకిరి సచివాలయం పరిధిలో ఆటల పోటీలను ఎంపిపి బడుగు రమేష్, జెడ్పిటిసి వారా నూకరాజు ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు, ముసిలి నాయుడు, రీమల శ్రీను, ఎంపిటిసి సడ్డా మల్లేశ్వరి, తహశీల్దారు తిరుమలరావు, కన్వీనర్ రామరాజు పాల్గొన్నారు.

కొయ్యూరులో పోటీలను ప్రారంభిస్తున్న ఎంపిపి రమేష్ తదితరులు

రాజవొమ్మంగి : మండలంలో ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని ఎంపీపీ గోము వెంకటలక్ష్మి, సొసైటీ అధ్యక్షులు సింగిరెడ్డి రామకృష్ణ ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీడీవో లోకుల యాదగిరిశ్వరరావు, సుబ్రహ్మణ్య ఆచారి, వెలుగు ఏపీఎం ఆదినారాయణ, వ్యవసాయ శాఖ ఏవో రమేష్ నాయుడు, వైసీపీ నేతలు దాట్ల వెంకటేశ్వరరాజు, ఎన్ కుశరాజు, కనిగిరి వీరబాబు, కనిగిరి దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

మారేడుమిల్లి : మండలంలో ఆడదాం ఆంధ్ర కార్యక్రమాన్ని ఎంపీపీ సార్ల లలిత కుమారి, జడ్పిటిసి గొర్లె బాలాజీ బాబు ఆధ్వర్యంలో మండల డెవలప్మెంట్ అధికారి వీర కిషోర్ సమక్షంలో ప్రారంభించారు. కార్యక్రమంలో మండలంలోని అధికారులు సచివాలయ సిబ్బంది, వాలంటరీలు పాల్గొన్నారు.

మారేడుమిల్లిలో పోటీలను ప్రారంభిస్తున్న ఎంపిపి లలితకుమారి తదితరులు

అనంతగిరిలో ఆడుదాం ఆంధ్రా పోటీల్లో జెడ్‌పిటిసి గంగరాజు

రాజవొమ్మంగిలో పోటీలను ప్రారంభిస్తున్న ఎంపిపి వెంకటలక్ష్మి

సీలేరులో పోటీలను ప్రారంభిస్తున్న సిఆర్‌పిఎఫ్ డిఎస్‌పి సురేష్

మాట్లాడుతున్న యూనియన్ అధ్యక్షులు దాడి రాజు, రాంబాబు, రాఘువ

4 నుంచి ఐటిడిఎ వర్కర్స్ నిరవధిక సమ్మె

ప్రజాశక్తి- అరకు/అరుకు రూరల్ : అరకులోయలో ఐటిడిఎ పరిధిలోని పద్మాపురం గార్డెన్, గిరిజన మ్యూజియం, కొత్తవలస హెచ్ఎంటిసి, చింతపల్లి హెచ్ఎంటిసిల్లో పనిచేస్తున్న దినసరి వేతన కార్మికులు న్యాయమైన డిమాండ్ల పరిష్కారానికి వచ్చేనెల 4 నుంచి నిరవధిక సమ్మె చేయనున్నట్లు ఐటిడిఎ వర్కర్స్ యూనియన్, సిఐటియు అధ్యక్షులు దాడి రాజు, రాంబాబు, రాఘవ తెలిపారు మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ, ఈనెల 17న ఒకరోజు మెరుపుసమ్మె చేసి తమ నిరసనను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లినా, వారి నుంచి ఎటువంటి స్పందన లేకపోవడంతో వచ్చేనెల 4నుంచి నిరవధిక సమ్మెకు వెళుతున్నామన్నారు. ఈ మేరకు పాడేరు ఐటిడిఎ పిఒ, గిరిజన మ్యూజియం క్యూరేటర్‌లకు నిబంధనల మేరకు 15 రోజులు ముందుగానే సమాచారం, నోటీసు ఇచ్చి సమ్మెకు వెళ్తున్నామన్నారు. కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని, కలెక్టర్ గెజిటివ్ ప్రకారం ఒకే రకమైన వేతనాలచెల్లింపు, పిఎఫ్, ఇఎస్ఐ సౌకర్యం కల్పన, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం చెల్లింపు వంటి న్యాయమైన డిమాండ్లను తక్షణమే నెరవేర్చాలని కోరారు.

2010- 11 సంవత్సరంలో పద్మపురం గార్డెన్, కొత్తవలస హెచ్ఎంటిసి కార్మికుల వద్ద పిఎఫ్ పేరుతో 12 శాతం జీతాలు కోత విధించి పిఎఫ్ ఖాతాలో జమ చేయకుండా అధికారులు పక్కదారి పట్టించారని, కోత విధించిన డబ్బులు తిరిగి కార్మికుల చెల్లించాలని డిమాండ్ చేశారు. గిరిజన మ్యూజియం, పద్మాపురం గార్డెన్ పర్యటకంగా అభివృద్ధి చేయాలని తెలిపారు.

ఆటో జీపు యూనియన్ నేతలతో మాట్లాడుతున్న సిఐ సుధాకర్

ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు

ప్రజాశక్తి -హుకుంపేట: ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే కేసులు, చర్యలు తప్పవని పాడేరు సిఐ సుధాకర్, పెదబయలు ఎస్ఐ సతీష్ హెచ్చరించారు. మంగళవారం హుకుంపేట మెయిన్ రోడ్‌లో ఆటో జీపు యూనియన్ నేతలతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ, ట్రాఫిక్ నిబంధనలనుప్రతిఒక్కరూ పాటిస్తే ప్రమాదాలకు ఆస్కారం లేకుండా సురక్షితగంగా గమ్యస్థానాలను చేరుకోవచ్చని సూచించారు. ఆటోల్లో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించవద్దని, మితిమీరిన వేగం, మద్యం మత్తులో వాహనాలను నడపడం, ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘన, డ్రైవింగ్ లైసెన్స్, వాహనపత్రాలు అన్నీ విధిగా ఉండాలని సూచించారు. ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా వ్యవహరించాలని సూచించారు.

శుభం బన్సల్‌ను సత్కరిస్తున్న కలెక్టర్ సుమిత్ కుమార్

బదిలీ అధికారులకు ఘన సత్కారం

ప్రజాశక్తి - పాడేరు: జిల్లాలో ఉత్తమ సేవలు అ0దించిన మంచి అధికారిగా సంయుక్త కలెక్టర్ జే. శివ శ్రీనివాసు నిలిచారని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ కొనియాడారు. అదేవిధంగా ప్రజల మన్ననలు పొందిన మంచి అధికారిగా శుభం బన్సాల్ రంపచోడవరం ప్రజల మనస్సులలో సుస్థిరంగా నిలిచారని కొనియాడారు. సంయుక్త కలెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న జే. శివ శ్రీనివాసును బిసి సంక్షేమ శాఖ సంచాలకులుగాను, రంపచోడవరం సబ్ కలెక్టర్ శుభం బన్సాల్ ను తిరుపతి జిల్లా సంయుక్త కలెక్టర్ గాను బదిలీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన విషయం విదితమే. ఈ నేపధ్యంలో ఇరువురు అధికారులు విధుల నుండి రిలీవైన సందర్భంగా మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో రెవిన్యూ సంఘం తరుపన ఆత్మీయ వీడుకోలు పలికి ఘన సన్మానం నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న కలెక్టర్ మాట్లాడుతూ, భూముల రిసర్వే, రెవిన్యూ సేవలు, వినియోగదారుల సంబంధిత విషయాలు, పౌర సరఫరాలు, ధాన్యం సేకరణ తదితర సేవలలో అత్యంత కింది స్థాయి సిబ్బందితో కూడా మంకమై జేసి ఉత్తమ సేవలు అందించారన్నారు. పోలవరం ముంపు భాధితుల పునరావాసం, కోర్టు కేసులు, జాతీయ రహదారి భూ సేకరణ, ప్రజల విజ్ఞప్తుల పరిష్కారంలో చొరవ మొదలగు అంశాలలో సబ్ కలెక్టర్ ఉత్తమ ప్రతిభ కనపరిచారన్నారు. ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారి వి. అభిషేక్ మాట్లాడుతూ, జేసి శివ శ్రీనివాసులాంటి అనుభవజ్ఞులతో కలసి పని చేయటం మంచి అనుభవ0 వచ్చిందని, స్నేహితులైన శుభంతో కలిసి పని చేయటం అదష్టంగా భావిస్తున్నాని చెప్పారు. ఈ సందర్భంగా భవిష్యత్తులో వారు మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

సన్మాన గ్రహీతలైన జే. శివ శ్రీనివాసు, శుభం బన్సాల్ జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్‌కు, ప్రాజెక్ట్ అధికారి, అభిషేక్ కు, రెవిన్యూ అధికారులు, సిబ్బందికి, జిల్లా ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నూతన జేసి కే. కార్తీక్, డిఆర్ఓ పి. అంబేద్కర్, ఎస్డిసిలు వివి రమణ, వివిఎస్ శర్మ, రెవిన్యూ సంఘం ప్రతినిధులు చిన్ని కష్ణ, త్రినాధరావు నాయుడు, జిల్లా అధికారులు, తహసిల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

5 శాతం స్కానింగ్‌లు ఉచితంగా చేయాలి

ప్రజాశక్తి - కలెక్టరేట్ : విశాఖ నగర పరిధిలోని, అలాగే జిల్లాలోని ఇతర ప్రాంతాలలో ఉన్న ప్రైవేటు స్కానింగ్ సెంటర్లలో 5 శాతం స్కానింగ్‌లను ఉచితంగా చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జున ఆదేశించారు. జిల్లా కలెక్టర్ సమావేశ మందిరంలో మంగళవారం ఆయన అధ్యక్షతన పిసి అండ్ పిఎన్‌టిడి యాక్ట్ జిల్లా స్థాయి మల్టీ మెంబర్ ఎప్రాప్రియే అథారిటీ, ఏట్ జిల్లా స్థాయి సలహా కమిటీ సంయుక్త సమావేశం జరిగింది. పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

జనసేనలోకి వైసిపి ఎమ్మెల్సీ వంశీకృష్ణ ?

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : అధికార పార్టీ ఎమ్మెల్సీ వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్ పార్టీ మారతారంటూ రెండు రోజులుగా ప్రచారం సాగుతోంది. ఆయన ఈ నెల 27న మంగళగిరిలో జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ సమక్షంలో పార్టీలో చేరనున్నట్టు తెలుస్తోంది. ప్రస్తుతం స్థానిక సంస్థల ఎమ్మెల్సీగా కొనసాగుతున్న వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్‌ను రానున్న సార్వత్రిక ఎన్నికల్లో గాజువాక నుంచి పోటీ చేయాలని అధిష్టానం కోరగా తనకు తూర్పు నియోజకవర్గం అసెంబ్లీ సీట్ కావాలని ఆయన కోరారని, ఆయన ప్రతిపాదనకు వైసిపి అధిష్టానం నో చెప్పిందని, దీంతో పార్టీ మారాలని ఆయన యోచిస్తునట్టు తెలుస్తోంది. ఇదిలా ఉండగా శ్రీనివాస్ యాదవ్ పార్టీ మారుతున్నారన్న సమాచారం అందుకున్న వైసిపి జిల్లా అధ్యక్షులు కోలా గురువులు, పలువురు సీనియర్ నాయకులు ఆయన్ని బుజ్జగించే ప్రయత్నాలు ప్రారంభించారు.

రైవాడ ఆయకట్టును దెబ్బతీసే..

పంప్డ్ స్టోరేజ్ పనులు నిలిపివేయాలి

సిపిఎం అనకాపల్లి జిల్లా కార్యదర్శి కె.లోకనాథం

ప్రజాశక్తి - అనకాపల్లి : జిల్లాలోని రైవాడ జలాశయానికి ప్రధాన నీటి వనరైన శారద నదిపై పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టు (పిఎస్‌పి) ఏర్పాటుకు చేస్తున్న ప్రయత్నాలను వెంటనే విరమించాలని సిపిఎం అనకాపల్లి జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు ఆ పార్టీ జిల్లా కార్యదర్శి కె.లోకనాథం మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. రైవాడ జలాశయానికి వచ్చే నీటి ప్రవాహాన్ని దెబ్బతీసే విధంగా ప్రభుత్వ విధానాలు ఉన్నాయన్నారు. అనంతగిరి మండలం పెదకోట వద్ద పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టు ఏర్పాటును రాష్ట్ర ప్రభుత్వం అదానీకి అప్పజెప్పడం, మరోవైపు రైవాడకు నీరు వచ్చే శారద నదిపై పిఎస్‌పిని ఏర్పాటు చేయడమంటే ఆయకట్టును పూర్తిగా నాశనం చేయడమే అవుతుందన్నారు. రైవాడ జలాశయంపై ఆధారపడి బతుకులీడుస్తున్న ప్రజానీకం మనుగడ ప్రశ్నార్థకమౌతుందని తెలిపారు. రైవాడ జలాశయానికి ఎదురయ్యే ముప్పు గురించి సాక్షాత్తు రాష్ట్ర జలవనరుల శాఖే సవివరమైన నివేదికను సిద్ధం చేసినా రాష్ట్ర ప్రభుత్వం మాత్రం అదానీకి ప్రాజెక్టు అప్పజెప్పాలని చూస్తోందన్నారు. అందులో భాగంగానే దేవరాపల్లి మండలం చింతలపూడి పంచాయతీ బలిపురం వద్ద మట్టి నమూనాలు సేకరిస్తున్నారని తెలిపారు. బలిపురం, మారికకొండ మధ్య శారద నది ఉందని, ఈ నది నీరు రైవాడ జలాశయానికి ప్రధాన నీటి వనరని తెలిపారు. ఈ నదిపై పిఎస్‌పి ఏర్పాటైతే 15,344 ఎకరాల రైవాడ ఆయకట్టు దెబ్బతింటుందన్నారు. ఈ నీటి వనరులను పవర్ ప్రాజెక్టులకు కేటాయిస్తే రైవాడ జలాశయం నిరుపయోగంగా మారుతుందన్నారు. ఆయకట్టు రైతుల ప్రయోజనాలు దెబ్బతింటాయన్నారు. విశాఖ నగర ప్రజలకు తాగునీరు సరఫరా చేసే అవకాశం భవిష్యత్తులో ఉండదన్నారు. ప్రభుత్వ స్థలంలో ఎక్కడైనా చిన్న నిర్మాణ పనులు ప్రారంభిస్తే హడావుడి చేసి అడ్డుకొనే ప్రభుత్వ యంత్రాంగం యథేచ్ఛగా స్థానిక సంస్థల అనుమతుల్లేకుండా మైనింగ్, జియాలజీల ప్రమేయం లేకుండా కొల్‌కతాకు చెందిన సంస్థతో ఈ సర్వేలు చేస్తున్నా పట్టనట్టు వ్యహరిస్తుండటం దారుణమన్నారు. ఉప ముఖ్యమంత్రి, జిల్లా మంత్రి బూడి ముత్యాలనాయుడు తన నియోజకవర్గంలో ఇంత జరుగుతున్నా కనీసం ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం పిఎస్‌పి ఏర్పాటుకు సంబంధించిన మట్టి నమూనా పనులు నిలిపివేయాలని, పిఎస్‌పి ప్రాజెక్టును వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ప్రభావిత ప్రాంతాల గిరిజనులు, ఆయకట్టు రైతులు, ప్రజలతో పోరాడి అడ్డుకుంటామని హెచ్చరించారు.

దేవరాపల్లిలో వినతిపత్రం అందజేస్తున్న సిపిఎం నాయకులు

దేవరాపల్లి : చింతలపూడి పంచాయతీలోని బలిపురం సమీపం నుంచి వీలుపర్తి పంచాయతీ మారిక కొండ వరకు అదానీకి చెందిన పంప్డ్ స్టోరేజీ ప్రాజెక్టు కోసం చేపడుతున్న పనులను వెంటనే ఆపాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు డి.వెంకన్న, మండల కార్యదర్శి బిటి.దొర తహశీల్దార్ ఎం.లక్ష్మికి వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు విలేకరులతో మాట్లాడారు. తాజా ప్రాజెక్టు వల్ల ఈ ప్రాంతానికి తీవ్ర నష్టం జరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే అధికార పార్టీ నాయకులు జోక్యం చేసుకుని నిలుపుదల చేయాలని, లేదంటే పతనం తప్పదని హెచ్చరించారు.

పాడి పరిశ్రమ అభివృద్ధికి కృషి

- కేంద్ర మత్స్య, పశుసంవర్ధక శాఖ మంత్రి పరుషోత్తం రూపాలా

ప్రజాశక్తి - గాజువాక : పాడి పరిశ్రమ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం అనేక రాయితీలు కల్పిస్తోందని కేంద్ర మత్స్య, పశు సంవర్ధక శాఖ మంత్రి పరుషోత్తం రూపాలా అన్నారు. విశాఖ డెయిరీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన డెయిరీ పూర్వ ఛైర్మన్ ఆడారి తులసీరావు విగ్రహాన్ని డెయిరీ వద్ద ఆయన ఆవిష్కరించారు. అనంతరం కృషి హాస్పిటల్ వద్ద కేన్సర్ బ్లాక్‌కు శంకుస్థాపన చేశారు. విశాఖ డెయిరీ ఆడిటోరియంలో జరిగిన రైతుల సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విశాఖ డెయిరీ యాజమాన్యం చేస్తున్న సేవలను కొనియాడారు. మంచి వాతావరణం మధ్య పాలు సేకరించడంతోపాటు రైతులకు సకాలంలో డబ్బులు చెల్లించడం వంటి పరిణామాలు తనకు నచ్చాయని తెలిపారు. పాడి పరిశ్రమ వల్ల రైతులు అనేక లాభాలు పొందవచ్చని అన్నారు.

మాట్లాడుతున్న మంత్రి పరుషోత్తం రూపాలా

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు మాట్లాడుతూ తులసీరావు క్రమశిక్షణగల వ్యక్తి అని తెలిపారు. ఆయన చిన్న యూనిట్‌గా ప్రారంభించిన డెయిరీ నేడు తెలుగు రాష్ట్రాల్లో విస్తృతమైందన్నారు. తులసీరావుకు భారతరత్న ప్రకటించాలని కోరారు. కార్యక్రమంలో అనకాపల్లి ఎంపీ సత్యవతి, రాజ్యసభ సభ్యులు జివిఎల్ నరసింహారావు, ఎమ్మెల్యేలు నాగిరెడ్డి, కరణం ధర్మశ్రీ పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి

ప్రజాశక్తి-కొయ్యూరు : కొయ్యూరు మండలం అంతాడ పంచాయితీ పరిధిలోని గ్రామాల సమస్యలపై సర్పంచ్ సుర్ల చంద్రావు కృషి చేస్తున్నట్లు వైసీపీ నాయకులు రీమల గంగాధర్ అన్నారు. మంగళవారం ఆయన గ్రామంలో ఇంటింటికి తిరిగి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తున్న సుర్ల చంద్రావును మరోసారి ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల నేతలు పాల్గొన్నారు.

వైసిపికి విపక్ష హోదా కష్టమే!

ప్రజాశక్తి -దుంబ్రిగుడ: వచ్చే 2024 సార్వత్రిక ఎన్నికల్లో వైసిపికి ప్రతిపక్ష హోదా వచ్చే అవకాశం కూడా లేదని టిడిపి అరకు నియోజకవర్గ ఇన్‌ఛార్జి సివేరి దొన్నుదొర అన్నారు. మంగళవారం డుంబ్రిగుడకమ్యూనిటీ భవనంలో బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమంలో మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగులతో పాటు అంగన్వాడీ, మున్సిపల్ కార్మికులు, ఆశాలు, సర్వశిక్ష ఉద్యోగులు, చివరకు వాలంటీర్లు సైతం తమ సమస్యల పరిష్కారానికి, హామీలను అమలు చేయకుండా మోసపుచ్చిన సీఎం జగన్, వైసిపి ప్రభుత్వ వైఖరికి నిరసనగా రోడ్డెక్కి ఆందోళన బాటపడుతున్నారన్నారు. టిడిపి, జనసేన ఉమ్మడి మేనిఫెస్టోలోని పథకాలపై ప్రజల నుంచి విశేషస్పందనతో పాటు లోకేష్ యువగళం పాదయాత్రకు విశేషస్పందన, బహిరంగ సభ విజయవంతం కావడమే ఇందుకు నిదర్శనమన్నారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు టి సుబ్బారావు, టిఎన్‌టియుసి అరకు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి ఎం స్వామి, మాజీ ఎంపిపి కే దన్నిరావు, భాస్కరరావు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పలుచోట్ల సిపిఐ ఆవిర్భావ దినోత్సవం

ప్రజాశక్తి-కొయ్యూరు : ప్రజా సమస్యలపై నిత్యం స్పందిస్తూ, ప్రజలపక్షాన నిలబడి పోరాడే పార్టీ సిపిఐ అని ఆ పార్టీ మండల కార్యదర్శి ఇరువాడ దేవుడు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం వద్ద సిపిఐ 99వ వ్యవస్థాపక దినోత్సవాన్ని అల్లూరి జిల్లా సిపిఐ నాయకులు ఘనంగా నిర్వహించారు. పార్టీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు డి కనకరాజు, దర్శి సతీష్, నాగరాజు, జల్లి రాంబాబు, సిపిఎం జిల్లా నాయకులు ఎస్.సూరిబాబు, మాజీ ఎంపీటీసీ శివరామరాజు, మాజీ సర్పంచ్ గుమ్మా రాంబాబు పాల్గొన్నారు.

సీలేరు : జీకే వీధి మండలం దారకొండలో మంగళవారం సిపిఐ 99వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నాయకులు సుంకర విష్ణుమూర్తి జెండా ఆవిష్కరణ చేశారు. కార్యక్రమంలో నాయకులు కూడా త్రినాథ్, ఎ.గోవిందరావు పాల్గొన్నారు.

చింతపల్లి : సిపిఐ ఆవిర్భావ దినోత్సవాన్ని చింతపల్లిలో పార్టీ మండల కార్యదర్శి పేట్ల పోతురాజు ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఆపార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు షేక్ రెహ్మాన్, ఎర్ర బొమ్మల ఎంపిటిసి సెగ్గే సత్తిబాబు పాత బస్టాండ్ కూడలిలో సిపిఐ స్తూపం వద్ద పార్టీ జెండాను ఆవిష్కరించారు.

వంగవీటి మోహన్ రంగా వర్ధంతి

ప్రజాశక్తి-చింతూరు : వంగవీటి మోహన రంగా 43వ వర్ధంతి కార్యక్రమంలో మండల కేంద్రంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ఆర్టీసీ బస్టాండ్ వద్ద మోహన్‌రంగా ఫొటోలో ఫ్లెక్సీలను ఆవిష్కరించి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం చింతూరు గవర్నమెంట్ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంచారు. క్రికెట్ గ్రౌండ్లో స్టేజి ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సింగంశెట్టి దుర్గారావు, హరీష్ నాయుడు, రియాజ్, గణేష్, జీవన్ తదితరులు పాల్గొన్నారు .

రహదారికి మరమ్మతులు

ప్రజాశక్తి - సీలేరు : జీకే వీధి మండలం పెదవలస నుండి దేవరాపల్లికి వెళ్లే రహదారి అస్తవ్యస్తంగా ఉండటంతో పోలీసులు స్పందించి మంగళవారం జీకే విధి ఎస్సై అప్పలసూరి ఆధ్వర్యాన గోతులను పుడ్చారు. ఈ రహదారిలో పెద్ద పెద్ద గోతులు ఉండటంతో ఈ మార్గంలో ఆర్టీసీ బస్సులో దేవరపల్లి పెదవలస ప్రయాణికులు ప్రయాణానికి నరకయాతన పడేవారు. వాహనచోదకులు అనేక ఇబ్బందులుకు గురయ్యేవారు. దీంతో జికె. వీధి మండల సిఆర్పి పోలీసులు స్పందించి మరమ్మతులు చేపట్టారు. దీంతో ఆయా గ్రామ ప్రజలు సంతోషాన్ని వ్యక్తం చేశారు.

గెలుపు గుర్రానికే దక్షిణం సీటు

ప్రజాశక్తి - కలెక్టరేట్ : దక్షిణ నియోజకవర్గంలో గెలుపు గుర్రానికే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సీటు ఇస్తారని, ఆయన తప్పుడు నిర్ణయాలు తీసుకోరని ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ స్పష్టం చేశారు. ఆశీలుమెట్ట అశోక్ నగర్‌లోని తన కార్యాలయంలో మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడారు.